తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
20 అక్టోబర్ 2026
పేజీలు : 08
Follow :





## ఇబ్రహీంపట్నం నుండే

# ఫ్యూచర్ సిటీ సేవలు







### ఫ్యూచర్ సిటీలో పటిష్ట వ్యవస్థ..

తెలంగాణ ప్రభుత్వం 2025 డిసెంబర్‌లో సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని కొన్ని ప్రాంతాలను పునర్వ్యవస్థీకరించి ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ఏర్పాటు చేసింది. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహించడం, నేరాల నియంత్రణ, పోలీసు పర్యవేక్షణను మెరుగుపరచడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం ఈ కమిషనరేట్ ప్రధాన లక్ష్యాలు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు ఈ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి.

- ఆధునిక సాంకేతికత, ప్రజల భద్రత, మెరుగైన పోలీసు సేవలకు ప్రాధాన్యం
- ముఖ్యమంత్రికి పోలీసుల గౌరవ వందనం
- కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు
- ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి
- హాజరైన డీజీపీ సీ.వీ. ఆనంద్, డీజీ అభిలాషా బిష్ట్, డీజీపీ మహేశ్ భగవత్..
- ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకరయ్య, ప్రకాష్ గౌడ్

## కమిషనరేట్‌ను ప్రారంభించిన సీఎం ఎ. రేవంత్ రెడ్డి

### తెలంగాణ అభివృద్ధిలో మరో ముందడుగు

**రంగారెడ్డి, అక్టోబరు 19 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, వేగవంతమైన పోలీసు సేవలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోలీసు వ్యవస్థను మరింత మెరుగుపరచడంలో ఈ కమిషనరేట్ కీలక పాత్ర పోషించనుంది. కమిషనరేట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి పోలీసు బలగాలు ఘనంగా గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రికి ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో కలిసి కమిషనరేట్ ప్రాంగణమంతా తిరిగి, కార్యాలయాన్ని స్వయంగా చూపించారు.









## జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

### శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని పిలుపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 19 (జనంసాక్షి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. పండుగను శాంతియుత వాతావరణంలో, సోదరభావంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు.

# ఇబ్రహీంపట్నం ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్



**రంగారెడ్డి, అక్టోబర్ 19(జనం సాక్షి):** విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు, అభిమానులకు పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ అన్నారు. దుర్గాభవాని దివ్య ఆశీస్సులతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. అలాగే నియోజకవర్గాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం శ్రమిస్తుందని, ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని స్పష్టం చేశారు. విజయదశమి ఇచ్చే స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పావన పర్వదినాన నియోజకవర్గ రైతాంగానికి, పాడిపంటలకు, యువతకు, మహిళలకు సకల విజయాలు సిద్ధించాలని శ్రీ దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు కానుగుల మహేష్ పేర్కొన్నారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

కేశంపేట, అక్టోబర్ 19 (జనం సాక్షి) : మండల పరిధిలోని పుట్టొని గూడ గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు. 9వ రోజు దుర్గామాతకు గ్రామ సర్పంచ్ కె. చప్లి భాస్కర్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత కరుణ కటాక్షం గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి చల్లని చూపుతో ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల రాజు, వార్డు సభ్యులు, నాయకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు



**మోమిన్ పేట అక్టోబర్ 19 (జనం సాక్షి):** దుర్గామాత పూజలో 2 వాడు బి లక్ష్మమ్మ నారాయణరెడ్డి మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య మాజీ సర్పంచ్ మల్లారెడ్డి మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ కమిటీ సోమారపు బాబు బి కే ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని వెంకటరెడ్డి ఎల్ఐసి మాణిక్ రెడ్డి నరసింహారెడ్డి మల్లారెడ్డి కృష్ణారెడ్డి శ్రీనివాసరెడ్డి మల్లారెడ్డి చిన్నా రెడ్డి ఒగ్గు శ్రీనివాస్ రామస్వామి పంతులు సంగమేశ్వర్ స్వామిగ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి సామూహికంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదానంలో పాల్గొనడం జరిగింది.



# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు

## కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహా రెడ్డి



**హయత్‌నగర్, అక్టోబర్ 19 (జనం సాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సూర్యనగర్, ప్రియదర్శిని కాలనీ, వీరభద్ర కాలనీలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో హయత్‌నగర్, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, ఆడపడుచులతో కలిసి వారు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ సంబరాలను ఆస్వాదించారు. తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిని పూజిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఆత్మీయత, ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, లెక్చరర్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, జిల్లా ఎండోమెంట్ నాయకులు నక్క రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టబోయిన నర్సింహా, అరుణ్, బీజేవైఎం నాయకులు ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# నాభిశిల బొడ్రాయి ప్రథమ వార్షిక మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**హయత్‌నగర్, అక్టోబర్ 19 (జనం సాక్షి):** హయత్‌నగర్‌లోని అయ్యప్ప దేవాలయంలో శ్రీశ్రీశ్రీ నాభిశిల బొడ్రాయి ప్రథమ వార్షిక మహోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ గ్రామ పెద్దలు పాల్గొని ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల్లో బొడ్రాయికి విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. బొడ్రాయిని గ్రామానికి కేంద్ర బిందువుగా భావిస్తూ, గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా పూజించడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయమని తెలిపారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన పూర్వీకులు అందించిన ఆచార సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని అన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ, వాటి ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నెల 31, నవంబర్ 1 తేదీల్లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ నాభిశిల బొడ్రాయి ప్రథమ వార్షిక మహోత్సవాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. బొడ్రాయి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, యాదవ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్, గ్రామ పెద్దలు కళ్లెం రవీందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, నక్క దర్శన్ గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణిలో ఒకే దరఖాస్తు

**మర్పల్లి అక్టోబర్ 19 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక్క దరఖాస్తు మాత్రమే వచ్చిందని ఎంపీడీవో శాంతమ్మ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు. వచ్చిన ఒక దరఖాస్తు రెవెన్యూ శాఖకు సంబంధించింది. వచ్చిన ఒక దరఖాస్తును సంబంధిత అధికారులకు అందజేశామని వారు తెలిపారు. ప్రజలు తమ వ్యక్తిగత, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల నుండి అందిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారంచేందుకు చర్యలు చేపడతారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ అంజిరెడ్డి, విద్యుత్తు లైన్మెన్ కృష్ణ, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కక్ష సాధింపుల్లో బతుకమ్మ 'బలి'!

**హయత్ నగర్, అక్టోబర్ 19 (జనం సాక్షి):** ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు అందించకపోవడం తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీపై కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ కేవలం కొన్ని రోజులపాటు జరుపుకునే పూల పండుగ మాత్రమే కాదని, అది కోట్లాది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బతుకమ్మ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంస్కృతి, భాష, సంప్రదాయాలు నిర్లక్ష్యానికి గురైన సమయంలో మహిళలు వీధివీధినా బతుకమ్మ ఆడుతూ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. పూల సింగిడిలా కదిలిన ఆడబిడ్డలు బతుకమ్మ వేడుకల ద్వారా ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించారని పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్ర పోషించిన బతుకమ్మ పండుగ ఖ్యాతిని మహిళలు గల్లీ నుంచి ఢిల్లీ వరకు, అంతర్జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లారని తెలిపారు. అలాంటి బతుకమ్మ పండుగకు స్వరాష్ట్రంలో తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై మహిళలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను రాజకీయ కక్ష సాధింపులకు వేదికగా మార్చడం సమంజసం కాదని హితవు పలికారు. ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ




రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు రాజకీయాలకు అతీతంగా గౌరవం ఇవ్వాలని ఆయన కోరారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, అర్హులైన మహిళలకు బతుకమ్మ చీరలు అందించే విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. మహిళల ఆత్మగౌరవం రాజకీయాలకు బలి కాకూడదు. తెలంగాణ సంస్కృతిని గౌరవించడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవించడమేనని బొంగు వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# మహిళలు నిశ్శబ్దంగా ఉండరు...

- న్యాయం కోసం కలిసికట్టుగా పోరాడుతాం
- ఢిల్లీలో మహిళలు, ట్రాన్స్‌జెండర్లపై పోలీసుల
- అణిచివేతను ఖండించిన పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ






**హయత్ నగర్, అక్టోబర్ 19 (జనం సాక్షి):** ప్రత్యేక సమగ్ర సర్వేకు వ్యతిరేకంగా అక్టోబర్ 2న ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై మహిళా సంఘాల జాతీయ సమన్వయం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని తెలంగాణ ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పి అనసూయ, కార్యదర్శి అందే మంగ లు సంయుక్త ప్రకటనలలో తెలిపారు. ఆందోళనలో పాల్గొన్న మహిళలు, ట్రాన్స్‌జెండర్లపై లైంగిక వేధింపులు, దాడులు, నిర్బంధం జరిగినట్లు వీడియోలు, ఫొటోలు, ప్రత్యక్ష సాక్షుల కథనాలు వెల్లడిస్తున్నాయని సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. మహిళా జర్నలిస్టులను వేధించడం, బస్సులో నిర్బంధించి అవమానకరంగా ప్రవర్తించడం వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. మహిళలను అవమానించడం, అణచివేయడం ద్వారా వారి గొంతును నొక్కేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమని మహిళా సంఘాలు పేర్కొన్నాయి. మహిళలు, ట్రాన్స్‌జెండర్లపై శారీరక, లైంగిక దాడులను వ్యతిరేకిస్తున్నామని, ఈ ఘటనలకు సంబంధించి ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరించాలని డిమాండ్ చేశాయి. మహిళలను రాజకీయ, ప్రజా జీవితాల నుంచి దూరం చేసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశాయి. మహిళలపై హింసకు పాల్పడే వారిని సమర్థించే ధోరణులు ఆందోళనకరమని పేర్కొంటూ, మహిళలు అన్యాయాన్ని చూస్తూ నిశ్శబ్దంగా ఉండరని హెచ్చరించాయి.

### అక్టోబర్ 20న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపు

మహిళలపై లైంగిక వేధింపులు, హింసకు వ్యతిరేకంగా, హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ 20న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మహిళా సంఘాల జాతీయ సమన్వయం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా వ్యాసాలు, సందేశాలు రాయడం, హక్కుల పరిరక్షణపై ఆడియోలు, వీడియోలు రూపొందించడం, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించింది. ఇళ్ల నుంచి కాలేజీలు, గ్రామాలు, కార్యాలయాలు, పని ప్రదేశాల వరకు సమావేశాలు నిర్వహించడం, నిరసనలు తెలపడం, ప్రత్యక్ష ప్రసారాల ద్వారా తమ నిరసనను వ్యక్తం చేయడం, బాధితుల తరఫున గొంతు వినిపించడం వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరింది.

ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ మరో పది మందిని సమీకరించి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చింది. మహిళలపై హింసను అరికట్టడం, బాధితులకు న్యాయం చేయడం, ప్రభుత్వ జవాబుదారీతనాన్ని నిర్ధారించడం లక్ష్యంగా ఐక్యంగా పోరాడాలని సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రకటనపై ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ), ప్రగతిశీల మహిళా సంఘటన్ (పి ఎం ఎస్), ఇస్త్రీ జాగృతి మంచ్ (ఐజేఎం), సమత (పశ్చిమ బెంగాల్), నారీ ముక్తి సమితి (ఎన్.ఎం.ఎస్) తదితర మహిళా సంఘాల జాతీయ సమన్వయం పిలుపునిచ్చింది.

"మహిళలు నిశ్శబ్దంగా ఉండరు.. న్యాయం కోసం కలిసికట్టుగా పోరాడుతాం" అని మహిళా సంఘాలు స్పష్టం చేశాయి.

## ఘనంగా తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి

బోడుప్పల్-జనంసాక్షి: మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ దేవి కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం కాలనీ అధ్యక్షుడు ఎలిమినేటి జంగారెడ్డి, అశోక్ రెడ్డి, మహేందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి,సోమిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్లలో వివాహిత మహిళ అదృశ్యం



చేవెళ్ల, అక్టోబర్ 19 (జనంసాక్షి) చేవెళ్ల పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న పుట్ట అలివేలమ్మ (20) అదృశ్యమైనట్లు ఆమె భర్త పల్లె గోనల బాలరాజ్ చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మహిళ ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాలరాజ్‌కు పుట్ట అలివేలమ్మతో సుమారు ఏడాది క్రితం వివాహమైంది. వివాహం అనంతరం ఆమెను తన స్వగ్రామమైన ముష్టిపల్లి, పెద్దకొత్తపల్లి మండలం నుంచి చేవెళ్లకు తీసుకువచ్చి నివాసముంటున్నాడు. అలివేలమ్మ చేవెళ్లలోని ఓ బుక్‌స్టోర్‌లో పనిచేస్తోంది. ఈ నెల 19వ తేదీ ఉదయం సుమారు 7 గంటలకు బాలరాజ్ కూలి పనికి వెళ్లాడు. అనంతరం ఉదయం 11 గంటల సమయంలో అతని అత్త వీరమ్మ ఫోన్ చేసి, అలివేలమ్మ ఇంటి నుంచి ఓ బ్యాగ్ తీసుకుని వెళ్లిపోయినట్లు సమాచారం ఇచ్చింది. ఈ నెల 19వ తేదీ ఉదయం సుమారు 9 గంటలకు పాన్‌షాప్ వద్దకు వచ్చి, జడ వేసుకుని వస్తానని చెప్పి వెళ్లినట్లు సమాచారం ఇచ్చారు. బంధువులు, తెలిసినవారి వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో బాలరాజ్ పోలీసులను ఆశ్రయించాడు. అదృశ్యమైన మహిళ వివరాలు పుట్ట అలివేలమ్మ, వయస్సు 20 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 3 అంగుళాలు, చామనఛాయ, తెలుగు మాట్లాడుతుంది. అదృశ్యమైన సమయంలో పంజాబి డ్రెస్ ధరించి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలివేలమ్మ ఆచూకీ తెలిసినవారు లేదా ఎక్కడైనా గుర్తించినవారు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని చేవెళ్ల సీఐ నరేందర్ రెడ్డి కోరారు. మహిళ ఆచూకీ గుర్తించేందుకు ప్రజలు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మచ్చ బొల్లారంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



అల్వాల్, అక్టోబరు 19 (జనంసాక్షి): అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారంలో ఆదివారం రాత్రి సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ నర్ల సురేష్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మర్రి మమతారెడ్డి, శాంతి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ.. గత 11 ఏళ్లుగా సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండి, ఆధ్యాత్మికత విరాజిల్లే ప్రాంతంలో ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానికులు, సేవాసమితి సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు బొబ్బిలి మధుసూదన్‌రెడ్డి, సులోచన, శారద, హరిత, ధనరాజ్, బాలేష్, బసిరుద్దీన్, వంశీ, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి మహాక్షేత్రంలో రాజరాజేశ్వరి దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు



**శామీర్ పేట, అక్టోబర్ 19(జనం సాక్షి ):** శామీర్ పేట డివిజన్ పరిధి లోని తూం కుంటలో శ్రీ గాయత్రి మహాక్షేత్రంలో శరన్నవ రాత్రోత్సవాల లో భాగంగా తొమ్మిదవ రోజు సోమవారం అమ్మ వారిని రాజరాజేశ్వరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త, వాక్ బ్రహ్మ, శిష్య జనోద్ధారక డాక్టర్ ఎస్.వి.ఎల్.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో వేద పండితుల బృందం మంత్రో చ్ఛరణల మధ్య శరత్నవరాత్రి ఉత్సవాలు కనుల పండగగా ముగిసాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,.. శరన్ నవరాత్రి ఉత్సవాలలో వివిధ రూపాలలో అమ్మవారి అలంకార సేవలతో పాటు అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు, నగరం తో పాటు వివిధ మండలాల భక్తులు పాల్గొని అమ్మవారిని సేవిస్తున్నారు.

# శామీర్ పేటలో బతుకమ్మ సంబురాలు

### ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రధానం

**శామీర్ పేట, అక్టోబర్ 19 (జనంసాక్షి ):** శామీర్పేటలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. శామీర్ పేటలో సద్దుల బతుకమ్మ సంబరాలు స్థానిక మాజీ సర్పంచ్ బత్తుల కిశోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ బహు మతులకు కిశోర్ యాదవ్ గోల్డ్, సిల్వర్ బహుమతులను అంద జేశారు. అలాగే ఎనిమిది మందికి చీరలను బహు మతులుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సీఐ కొండ నరసింహారెడ్డి, ఎస్సై శశివర్ధన్ రెడ్డిలు హాజరై మహిళలకు బహుమతులను అంద జేశారు. ఈ సందర్భంగా సీఐ కొండ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్ర దాయాలను కాపాడుతూ ముందు తరాలకు సంప్రదాయాలను తెలియ జేయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మైపాల్ రెడ్డి, శామీర్ పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, శామీర్పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్ గౌడ్, స్థానిక నాయకులు వైయస్ గౌడ్, డి సాయిబాబా, ముజీబ్, మేకల మహేందర్ యాదవ్, మేకల ఆంజనేయులు, బుర్క వెంకటేష్, వల్లపు బుచ్చి బాబు,తదితరులు పాల్గొన్నారు.



# ఆలూరు గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం

### బైక్‌ను ఢీకొన్న మరో మోటార్‌సైకిల్..

చేవెళ్ల, అక్టోబర్ 19 (జనంసాక్షి) చేవెళ్ల మండలం ఆలూరు గేటు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నంచేరి గ్రామానికి చెందిన అలూరి కిష్టయ్య అలియాస్ కృష్ణ (42) మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు బైక్‌పై ప్రయాణిస్తున్న గడ్డమీది మహిపాల్ గౌడ్ గాయపడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 7:30 గంటలకు కిష్టయ్య తన పశువుల నుంచి సేకరించిన పాలను ఆలూరు గ్రామంలోని పాల కేంద్రానికి సరఫరా చేసేందుకు హీరో ప్యాషన్ ప్లస్ మోటార్‌సైకిల్‌పై మహిపాల్ గౌడ్‌తో కలిసి బయలుదేరాడు. ఆలూరు గేటు సమీపంలోని ఆలూరు రహదారిపై వెళ్తుండగా, ఆలూరు వైపు నుంచి పల్సర్ మోటార్‌సైకిల్‌పై వస్తున్న బొర్ర హరి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి కిష్టయ్య ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టినట్లు మృతుడి భార్య అలూరి అమరావతి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో



కిష్టయ్యకు తల, కళ్ల సమీపంలో, ఛాతీతో పాటు శరీరంలోని ఇతర భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. మహిపాల్ గౌడ్‌కు కూడా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కిష్టయ్యను తొలుత చేవెళ్లలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



- **జవహర్ నగర్‌లో కేక్ కటింగ్.. మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ**
- **మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**జవహర్ నగర్, అక్టోబర్ 19 (జనంసాక్షి):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలను జవహర్ నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. జవహర్ నగర్ మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేసి సత్కరించారు. ప్రజా సేవకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బింగి లావణ్య, సతీష్ గౌడ్, శారద మనోహర్ రెడ్డి, గజ్వేల్ శంకర్, వంగాల భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శాగంటి వెంకటేష్‌తో పాటు వివిధ డివిజన్లకు చెందిన ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిపూర్ సద్దుల బతుకమ్మ సంబరాలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పైలెట్ రోహిత్ రెడ్డి**

**తాండూరు ఆక్టోబర్ 19(జనంసాక్షి):** తాండూరు పట్టణంలోని 9వ వార్డ్ సాయిపూర్ లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ .పట్లోళ్లదీప నర్సింలు ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఆదివారం సాయిపూర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దీపనర్సింలు మహిళలతో కలసి ఆటపాటలతో బతుకమ్మ ఆడిపాడారు.ప్రత్యక విద్యుత్ వెలుగులు విరజిమ్ముతూ ఏర్పాటు చేసిన రథంలో బతుకమ్మను ఊరేగించారు .రంగురంగుల దీపాల అలకరణలతో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ ఏర్పాట్లు మహిళలను ఆకట్టుకున్నాయి..ఏటా నిర్వహిస్తున్న విధంగానే ప్రత్యక గుర్తింపు చటుకునేల నియోజకవర్గంలోనే పెద్దఎత్తున్న సాయిపూర్ లో పట్లోళ్లదీపబినర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలు,ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ ప్రముఖులు పాల్గొని తాండూరు పట్టణం మారుమోగేలా బతుకమ్మ ఆడుతూ అంబరనంటేలా అట్టహాసంగా సంబరాలు జరుపుకున్నారు..



## చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో

# ఘనంగా విజయదశమి వేడుకలు

**సిబ్బందికి దుస్తులు, సబ్బులు, కాస్మెటిక్స్ పంపిణీ**

**చేవెళ్ల, అక్టోబర్ 19 (జనంసాక్షి):** విజయదశమి పండుగను పురస్కరించుకుని చేవెళ్ల పురపాలక సంఘం కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా ఆయుధ పూజ నిర్వహించారు. మున్సిపాలిటీ వాహనాలకు పూజలు చేసిన అనంతరం పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బందికి దుస్తులు, సబ్బులు, కాస్మెటిక్స్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ బండారి శైలజ, ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రత, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం వారు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి, మేనేజర్ ఉమేందర్, ఆర్వో నరేందర్, అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య, ఏఈ సాహితీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి, రాఘవేందర్ తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చిట్టిగిద్ద గ్రామంలో వివాహిత మహిళ మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**నవాబుపేట: అక్టోబర్ 19(జనం సాక్షి ):** చిట్టిగిద్ద గ్రామానికి చెందిన సుమలత భర్త అయ్యగల్ల ఆశీర్వాదం వయస్సు (27) అనే వివాహిత మహిళ మృతి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.పోలీసులకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం, సుమలతకు సుమారు 10 సంవత్సరాల క్రితం ఆయాగళ్ళ ఆశీర్వాదంతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ నెల 16వ తేదీన ఉదయం సుమలత కుమార్తె అనన్యశ్రీ ఇంటి ముందు ఆడుకుంటుండగా, ఉదయాన్నే ఎందుకు ఆడుకుంటున్నావని ఆమెను మందలించినట్లు



సమాచారం. ఈ సమయంలో ఆ మాటలు విన్న వారి పాలివారైనా ఇంటి పక్కనే వారు పెద్ద అనిత, చిన్న అనిత మరియు చిన్న అనిత భర్త ఆనందం కలిసి సుమలతను దూషించినట్లు సమాచారం.ఈ విషయాన్ని సుమలత తన భర్త ఆశీర్వాదానికి తెలియజేయగా, ఆయన కూడా ఆమెను మందలించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సుమలత తీవ్ర మనస్తాపానికి గురైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.అనంతరం, 18-10-2024న సాయంత్రం సమయంలో సుమలత ఉరివేసుకునగ అది చూసి తన భర్త ఉరి వేసుకున్న తాడును కోసి కొనఊపిరితో ఉన్న తన భార్యని దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ వికారాబాద్ కి తీసుకువచ్చిన కొద్దిసేపటికి మృతి చెందినట్లు సమాచారం.

## సేవా భయా సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

- **నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహణ.. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్**

**ఖైరతాబాద్, అక్టోబర్ 19 (జనం సాక్షి):** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సేవా భయా సేవా సంఘ్-నవరాత్రి ఉత్సవ కమిటీ, బాపునగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ పోటీల్లో మహిళలు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు. వివిధ రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులను తీర్చిదిద్ది కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, రైతు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు రాములు నాయక్ హాజరయ్యారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. భారతీయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు పరిచయం చేయడంతో



పాటు, సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. బాపునగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలు నాయక్ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు పి. చరణ్ సింగ్, రాకేష్ జాదవ్, కునాల్ రాథోడ్, మదన్ సింగ్, హరి జాదవ్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించి కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు స్థానికుల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ, ప్రజలను ఒకచోట చేర్చే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## తాండూరు మండలంలో పైలెట్ సందడి

తాండూరు ఆక్టోబర్ 19(జనంసాక్షి): తాండూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండలంలోని సంగెం కలాన్, మల్కాపూర్, ఐనెల్లి, మీటబావ్పల్లి, జినగుర్తి, సిరిగిరిపేట్, చింతామణిపట్నం గ్రామాల్లో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని సీనియర్ నాయకులతో మాట్లాడి స్థానిక పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి గ్రామాలకు రావడంతో మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు.

## విద్యుత్ వాహనంతో కాలుష్యానికి చెక్

తాండూరు ఆక్టోబర్ 19(జనంసాక్షి) పెరుగుతున్న వాయు కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు తాండూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. నూతన విద్యుత్ వాహనాన్ని (ఎలక్ట్రిక్ వెహికల్) కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వైద్యుడిగా ప్రజల ఆరోగ్యాన్ని



కాపాడడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నివారణకు తన వంతు కృషిగా ఈ విద్యుత్ వాహనాన్ని కొనుగోలు చేశాను. ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు విద్యుత్ వాహనాలను వినియోగించి కాలుష్య నివారణకు సహకరించాల అని పిలుపునిచ్చారు.

# పెద్దేముల్‌లో కీర్తిశేషులు చిట్టెపు ప్రకాష్ రెడ్డి స్మారక సర్కిల్ ప్రారంభం

## ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**పెద్దేముల్: అక్టోబర్ 19(జనంసాక్షి) :** పెద్దేముల్ మండల కేంద్రంలో కీర్తిశేషులు చిట్టెపు ప్రకాష్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వారి కుమారురులు చిట్టెకు రాఘవేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, సీపీఆర్ స్మారక ను తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి కుమారులు చిట్టి రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలను ఆయన అభినందించారు.అనంతరం డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కీర్తిశేషులు ప్రకాష్ రెడ్డి గారితో తనకున్న అనుబంధాన్ని, ఆయనతో కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రకాష్ రెడ్డి చేసిన సేవలను, ఆయన జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా సీపీఆర్ సర్కిల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జాదవ్ దారాసింగ్, పెద్దేముల్ సర్పంచ్ డి.వై. నరసింహులు, పెద్దేముల్ మండల పిఎసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, తట్టెపల్లి పిఎసిఎస్ చైర్మన్ పి. మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజీపూర్ నారాయణ రెడ్డి,



శోభారాణి,పెద్దేముల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షుడు సాయిలు,నాగులపల్లి సర్పంచ్ నాగిరెడ్డి, మంబాపూర్ సర్పంచ్ భార్గవి శ్రీనివాస్, పెద్దేముల్ మాజీ సర్పంచ్ బాలప్ప, మాజీ ఎంపీటీసీ కిషన్ రావు, రుద్రారం అంజిరెడ్డి,నరేందర్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచ్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుమిత్రానగర్ కనకదుర్గ ఆలయంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** సుమిత్రానగర్‌లోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ, చండీ హోమం నిర్వహించారు. వివేకానంద నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు దంపతులు కుంకుమ పూజలో పాల్గొని, పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పాలకమండలి సభ్యులు చంద్రకాంత్ రావు దంపతులను శాలువాతో సత్కరించారు.

## శ్రీ పాపిరెడ్డి కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ



**హయత్‌నగర్ అక్టోబర్ 19 జనం సాక్షి :** హయత్ నగర్ మండలం బియన్ రెడ్డి నగర్ డివిజన్ లోని శ్రీ పాపిరెడ్డి కాలనీ లో కాలనీ అధ్యక్షుడు పోడేటి సోమయ్య ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు సోమయ్య మహిళలకు, కాలనీవాసులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పాపిరెడ్డి కాలనీ కార్యదర్శి డి రవీందర్ నాయక్, కోశాధికారి యు పెద్దయ్య గౌడ్, ఉపాధ్యక్షులు టి రాఘవేందర్ ఎం వెంకటయ్య, కే నాగరాజు, సిహెచ్ లక్ష్మి, మహేశ్వరి, కల్పన, పబిత, గణేష్ యూత్ కమిటీ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్

**కొడంగల్ ,అక్టోబర్ 19(జనం సాక్షి) :** కొడంగల్ మండలం అంగడి రాయిచూర్ గ్రామంలో వీరన్న గుడి కాడ నిర్వహించిన దుర్గామాత పూజ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నాను.గ్రామంలో ప్రజలందరూ ఐకమత్యంతో ఉంటూ పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని, గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి సౌభాగ్య లక్ష్మి నాగప్ప,గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 19(జనంసాక్షి) :** విజయదశమి పర్వదినం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, సమాజంలో శాంతి, ఐకమత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**కొడంగల్, అక్టోబర్ 19 (జనం సాక్షి) :** కొడంగల్ మండలం హస్నాబాద్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో దుర్గామాత పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. దుర్గామాత ఆశీస్సులు గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.



## పండుగ సాయన్న జయంతి కరపత్రం ఆవిష్కరణ

**కొడంగల్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం పండుగ సాయన్న జయంతి వేడుకల కరపత్రాన్ని మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ ముదిరాజ్ సంఘం నాయకులు ఆవిష్కరించారు.ఈ నెల 22న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న పండుగ సాయన్న జయంతి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ నందారం ప్రశాంత్ మాట్లాడుతూ, పండుగ సాయన్న వంటి మహనీయుల చరిత్ర, వారి సేవలు, త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం డిసెంబర్ 10న నిర్వహించనున్న పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ ముదిరాజ్ సంఘం నాయకులు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రెడ్డి శ్రీనివాస్, వెంకటయ్య అడ్వకేట్, బాల్ రాజు, మడిగే శీను, బుగ్గప్ప, హనుమంతు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును వేగవంతం చేయాలి

### మాణిక్యం మల్లేష్ యాదవ్



**కొడంగల్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని విద్యావేత్త మాణిక్యం మల్లేష్ యాదవ్ కోరారు. నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లాల వారీగా వాట్సాప్ గ్రూపులు, మండలాల వారీగా గూగుల్ ఫారమ్‌ల ద్వారా వివరాల సేకరణ, సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆప్కాబ్ చైర్మన్‌తో మణికంఠ ఆత్మీయ భేటీ

### గన్ని వీరాంజనేయులుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మణికంఠ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులును సోమవారం ఏలూరు జిల్లా భీమడోలులో కె.ఎస్.ఎస్.మణికంఠ మర్యాద పూర్వకంగా కలిశారు. యంగ్ వర్కర్స్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్, ఎపిరాక్ పరిశ్రమ యూనియన్ ప్రధాన కార్యదర్శి అయిన మణికంఠ ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులుకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనతో ఆత్మీయంగా మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందని మణికంఠ పేర్కొన్నారు.

## సాయిపూర్‌లో బతుకమ్మ ఆడిన పైలెట్ రోహిత్ రెడ్డి దంపతులు



**తాండూరు అక్టోబర్ 19 (జనంసాక్షి)** తాండూరు పట్టణంలోని సాయిపూర్‌లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల దీపా నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తన సతీమణి ఆర్తి రెడ్డి మరియు మాతృమూర్తి వికారాబాద్ మాజీ జెడ్పీటీసీ ప్రమోదిని విఠల్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, మహిళల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని అన్నారు. పట్లోళ్ల దీపా నర్సింలు ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఇలా ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.

# ఎన్‌హెచ్‌ఎం పరిధిలో 121 ఉద్యోగాల భర్తీ

- వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.ఆనంద్
- మేడ్చల్ జిల్లాలో 16 కేటగిరీల్లో పోస్టులు
- ఈ నెల 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం), పట్టణ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌యూహెచ్‌ఎం) పథకాల కింద 16 కేటగిరీల్లో 121 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.ఆనంద్ సోమవారం ఒక్క ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు తదితర పోస్టులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**16 కేటగిరీల్లో ఖాళీలు..**

నోటిఫికేషన్ ప్రకారం బస్తీ దవాఖానాల్లో 17 మెడికల్ ఆఫీసర్లు, 32 స్టాఫ్ నర్సులు, ఎనిమిది సపోర్టింగ్ స్టాఫ్ పోస్టులు ఉన్నాయి. వీటితోపాటు ఎంఎల్‌హెచ్‌పీ/సీహెచ్‌ఓ/ఎంఓ పోస్టులు 13, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ ఒకటి, ఎన్‌సీడీ స్టాఫ్ నర్స్ ఒకటి, ఏఎన్ఎంలు ఎనిమిది, ల్యాబ్ టెక్నీషియన్లు 16, ఫార్మసిస్టులు రెండు, ఎన్‌యూహెచ్‌ఎం స్టాఫ్ నర్సులు 17 పోస్టులు భర్తీ చేయనున్నారు. పబ్లిక్ హెల్త్ మేనేజర్, ఆర్‌బీఎస్‌కే ఫార్మసిస్ట్, పీపీఎం/పీసీఎస్ఎం కోఆర్డినేటర్, జిల్లా హబ్ ఫార్మసిస్ట్, టీడీ మినీహబ్ మేనేజర్, మినీహబ్ సపోర్టింగ్ స్టాఫ్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.

**రూ.15,600 నుంచి రూ.52 వేల వరకు వేతనం**

పోస్టును బట్టి నెలకు రూ.15,600 నుంచి రూ.52,000 వరకు వేతనం చెల్లించనున్నారు. మెడికల్ ఆఫీసర్లకు రూ.52 వేలు, జిల్లా ఎపిడెమియాలజిస్ట్‌కు రూ.50 వేలు, ఎంఎల్‌హెచ్‌పీ/సీహెచ్‌ఓ/ఎంఓ పోస్టులకు అర్హతను బట్టి రూ.29,900 లేదా రూ.40 వేలు వేతనం నిర్ణయించారు. స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలు, ఫార్మసిస్టులు తదితర పోస్టులకు నోటిఫికేషన్‌లో పేర్కొన్న మేరకు వేతనాలు చెల్లిస్తారు. విద్యార్హతలు పోస్టును బట్టి ఎంబీబీఎస్, నర్సింగ్, ఫార్మసీ, సంబంధిత డిప్లొమా, డిగ్రీ లేదా పీజీ అర్హతలతో పాటు ఆయా కౌన్సిళ్లలో రిజిస్ట్రేషన్ అవసరం.

**23 నుంచి దరఖాస్తుల స్వీకరణ :** ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు ఆదివారం మినహా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అభ్యర్థులు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం, ఎఫ్-1, ఐడీఓసీ భవనం, అంతాయిపల్లి, శామీర్‌పేటలో దరఖాస్తులు సమర్పించాలి. రూ.500 రిజిస్ట్రేషన్ ఫీజును జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పేరిట జాతీయ బ్యాంకు నుంచి పొందిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలి.

**వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు :** అభ్యర్థులు https://medchal-malkajgiri.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారం, మార్గదర్శకాలను డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తిగా నింపిన దరఖాస్తుతోపాటు అవసరమైన ధ్రువపత్రాలు, డిమాండ్ డ్రాఫ్టను సమర్పించాలని డాక్టర్ కె.ఆనంద్ సూచించారు. ఎంపిక సమయానికి అందుబాటులో ఉన్న ఖాళీలను బట్టి పోస్టుల సంఖ్య పెరగవచ్చని లేదా తగ్గవచ్చని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసే ముందు పూర్తి నోటిఫికేషన్‌లోని అర్హతలు, నిబంధనలు, వేతన వివరాలను పరిశీలించాలని కోరారు.

# పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన పి. విజయారెడ్డి**



**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 19 (జనం సాక్షి) :** మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలను పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్,పీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి. విజయారెడ్డి ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లోని రోటరీ చౌరస్తా సమీపంలో, పి.వి. నరసింహారావు విగ్రహం పక్కన ఉన్న గంగమ్మ దేవాలయం బతుకమ్మ ఘాట్ వద్ద, అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పి. విజయారెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా వేడుకలను జరుపుకున్నారు. పండుగలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలకు పి. విజయారెడ్డి బహుమతులను అందజేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి వేడుకల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యంతో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.

# దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

**మైసిగండిలో మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నరసింహా పూజలు**



**కడ్తాల్ అక్టోబర్19(జనంసాక్షి) :** దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా తొమ్మిదో రోజు మహర్నవమి సందర్భంగా సోమవారం మైసగండిలో అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యపూజల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విశేషపూజలు,హోమం,అర్చనలు నిర్వహించారు.మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా దంపతులు చండీ హోమం, అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దుర్గామాత అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, అరుణ్, చంద్రయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# దుర్గామాత కరుణ ప్రజలందరిపై ఉండాలి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**కేశంపేట, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** దుర్గామాత కరుణ కటాక్షం ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండి ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజలలో భక్తి భావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట, అక్టోబర్ 19( జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంతోపాటు పాపిరెడ్డి గూడ, ఇప్పలపల్లి, దేవుని గుడి తండా, వేముల నర్వ గ్రామాలలో సోమవారం ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్తు, అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు , ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు అత్యంత చేరువైందన్నారు. మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారులు అందిస్తానని అన్నారు. సర్పంచులు పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, సింగిల్ విండో చైర్మన్ యెన్నం శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్, మండల మహిళా అధ్యక్షురాలు రాణి, సర్పంచులు లంకాల సురేష్ రెడ్డి, చేవెళ్ల శశిరేఖ యాదయ్య, సి. భాస్కర్ గౌడ్, మంద మంజుల జంగయ్య, వి. సుజాత హనుమంత్ నాయక్, పల్లెమోని సువర్ణ నర్సిములు, బొజ్జం సంతోష శ్రీశైలం, నాయకులు యారం భాస్కర్ రెడ్డి, కోడూరు రాములు, బండెల రాజేందర్ రెడ్డి, త్రిప్పి శెట్టి సుదర్శన్, చేవెళ్ల నర్సింహులు, వి. కిషన్ నాయక్, వెంకటేష్, ఇబ్రహీం, అమెర్, గుండెగళ్ల ఆంజయ్య, శ్రీకాంత్ రెడ్డి, సాయిలు, జంగయ్య, రమేష్, శ్రీనాథ్, ఆంజయ్య, భీమయ్య, రవి యాదవ్,గ్యార సురేష్, మధు, ముత్యాల్, లింగం పాల్గొన్నారు.

# అలై బలై వేడుకలకు గవర్నర్‌కు ఆహ్వానం

**బండారు దత్తాత్రేయ నేతృత్వంలోని ప్రతినిధి బృందం లోక్‌భవన్‌లో శివ ప్రతాప్ శుక్లాతో భేటీ**



**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో ఈ నెల 22న నిర్వహించనున్న అలై బలై వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను ఆహ్వానించారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నేతృత్వంలోని అలై బలై ప్రతినిధి బృందం సోమవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ఈ వేడుకలకు హాజరుకావాలని గవర్నర్‌కు ఆహ్వానం అందజేసింది.

గవర్నర్‌తో దౌత్యాధికారుల భేటీ

మరోవైపు, ఈజిప్టు రాజధాని కైరోలోని భారత రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ సి. సుప్పు, కువైట్‌లోని భారత రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ సంజయ్ కుమార్ ములుకా కూడా సోమవారం లోక్‌భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

# అంగరంగ వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

## మాజీ సర్పంచ్ పి.భీమప్ప ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన వేడుకలు



**యాలాల, అక్టోబర్ 19 (జనంసాక్షి)** : వేదమంత్రాల నడుమ ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతూ.. భక్తజనుల జయ జయ ద్వానాల మధ్య అగ్గనూరు గ్రామం దసరా నవరాత్రి ఉత్సవాల వేళ భక్తిభావంతో పులకించిపోయింది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం అగ్గనూరు గ్రామంలో నిర్వహించిన దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో విజయవంతంగా ముగిశాయి. గ్రామ మాజీ సర్పంచ్ పి. భీమప్ప ఆధ్వర్యంలో, ప్రస్తుత సర్పంచ్ పి. మంజుల భీమప్ప పర్యవేక్షణలో జరిగిన ఈ ఉత్సవాల్లో గ్రామస్తులంతా ఐకమత్యంతో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదమంత్రాల నడుమ సాగిన పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామం భక్తిరసంలో మునిగిపోయింది. గ్రామ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబించేలా ఉత్సవాలు సాగడంతో గ్రామస్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ ఉత్సవాల విజయవంతంలో గ్రామ పెద్దల పాత్ర, మహిళల భాగస్వామ్యం, యువత సహకారం ప్రత్యేకంగా నిలిచాయి. గ్రామ పెద్దలు తమ అనుభవంతో కార్యక్రమాలకు అండగా నిలవగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. యువత ఉత్సాహంగా సహకరించి కార్యక్రమాల నిర్వహణలో ముఖ్య భూమిక నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా భావించి కలిసికట్టుగా పనిచేయడంతో నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా ముగిశాయి. మాజీ సర్పంచ్ పి. భీమప్ప ఆధ్వర్యంలో, ప్రస్తుత సర్పంచ్ పి. మంజుల భీమప్ప పర్యవేక్షణలో గ్రామస్తుల సమష్టి సహకారం ఉత్సవాలకు మరింత వన్నె తెచ్చింది. గ్రామ పెద్దలు, మహిళలు, యువత చూపిన ఐకమత్యం అగ్గనూరు గ్రామ సామాజిక స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. దసరా నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ పెద్దలకు, మహిళలకు, యువతకు, గ్రామస్తులందరికీ మాజీ సర్పంచ్ పి. భీమప్ప ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో పాల్గొని, పరస్పర సహకారంతో ఉత్సవాలను దిగ్విజయంగా ముగించేందుకు తోడ్పడటం ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఐకమత్యం, సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ, కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా గ్రామస్తులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# వజ్రేష్ యాదవ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**బోడుప్పల్-జనంసాక్షి** : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలకు 18వ డివిజన్‌కు చెందిన అభిమానులు పులకండ్ల జంగారెడ్డి ఆధ్వర్యంలో దేవి కన్వెన్షన్ హాల్‌కు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఆయన నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

## ప్రజా సేవే నిజమైన సంతృప్తి : వజ్రేష్ యాదవ్

## బోడుప్పల్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు



**బోడుప్పల్-జనంసాక్షి** : ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవితానికి ప్రధాన లక్ష్యమని నిజమైన సంతృప్తి ప్రజాసేవలోనే లభిస్తుందని మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఆదరణ నమ్మకమే తనకు లభించిన అత్యున్నత బహుమతి అని ఆయన పేర్కొన్నారు. సోమవారం బోడుప్పల్ సర్కిల్‌లోని దేవి కన్వెన్షన్ హాల్‌లో వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పీర్జాదీగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పోగుల నరసింహ రెడ్డి, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మకు కళ్యాణ్ కుమార్, మేడిపల్లి డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పీర్జాదీగూడ అధ్యక్షుడు బండి శ్రీరాములు, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎనుగు జలెందర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పప్పుల అంజిరెడ్డి, బండారి రవీందర్, బొడిగే కృష్ణ గౌడ్, బైటింటి ఈశ్వర్ రెడ్డి, కాటపాక కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అమేర్ (అజ్జూ) పాల్గొన్నారు.



**అజ్జూ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా యుత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అమేర్ (అజ్జూ) అధ్వర్యంలో బోడుప్పల్ సర్కిల్ లోని కొన్ని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై పేదలకు అన్నదానం ప్రారంభించారు.



# చింతల్ బస్తీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్

**ఖైరతాబాద్, అక్టోబర్ 19 (జనంసాక్షి)** : మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు అని మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ అమీర్‌పేటలోని గణేష్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మనోహర్ , బాబు, మధుకర్ యాదవ్ తదితరులతో కలిసి వేడుకల్లో పాల్గొని మహిళలకు బతుకమ్మ పండుగ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతల్‌బస్తీ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోనూ మహేష్ యాదవ్ పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు తో కలిసి మహిళలతో మమేకమై పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ ఐక్యంగా జరుపుకోవడం సంతోషకర మని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

# వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**బోడుప్పల్-జనంసాక్షి** : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకల్లో ఉప్పల్ వర్క్‌షాప్ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వజ్రేష్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శ్రీరాములు,9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కాటపాక కుమార్, దుబ్బాక జైహింద్ గౌడ్, సత్యనారాయణ, రాజా రాజు, బచ్చు రాజు, రాజ్ కుమార్ గౌడ్, కాటపాక భారత్, కాటపాక విక్కి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**బోడుప్పల్-జనంసాక్షి**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా దేవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వజ్రేష్ యాదవ్ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ప్రకృతి స్ఫూర్తితో ఆరు డిజైనర్ సీలింగ్ ఫ్యాన్లతో బ్లూమ్ సిరీస్‌ను సరికొత్తగా తీర్చిదిద్దిన ఉషా

**అమీర్‌పేట (జనంసాక్షి) :** భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్స్ బ్రాండ్లలో ఒకటైన ఉషా ఇంటర్నేషనల్ తన ప్రీమియం సీలింగ్ ఫ్యాన్ల శ్రేణిని సరికొత్తగా తీర్చిదిద్దింది. ఇందులో భాగంగా ఉషా బ్లూమ్ సిరీస్ నుంచి ఆరు ఆకట్టుకునే ఫ్యాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో ఉషా బ్లూమ్ సన్‌స్పైర్ గ్లో, ఉషా బ్లూమ్ లిల్లీ గ్లో, ఉషా బ్లూమ్ లిల్లీ నోవా, ఉషా బ్లూమ్ డాలియా, ఉషా బ్లూమ్ ఫ్లుమేరియా, ఉషా బ్లూమ్ హెలెనియం ఉన్నాయి. ప్రకృతి అందాల స్ఫూర్తితో రూపొందిన ఈ శ్రేణి ఆధునిక ఇళ్లకు సమకాలీన డిజైన్, ఇంధన పొదుపు పనితీరు, మెరుగైన సౌకర్యాన్ని ఒకే చోట అందిస్తుంది. ఆధునిక ఇంటీరియర్లకు సరిపోయేలా రూపొందించిన బ్లూమ్ సిరీస్, పూల స్ఫూర్తితో రూపొందిన డిజైన్లను అధునాతన దీూణజ టెక్నాలజీతో మేళవిస్తుంది. దీంతో కేవలం 34ఔ తక్కువ విద్యుత్ వినియోగంతో ఈ ఫ్యాన్లు దాదాపు శబ్దం లేకుండా, ఇంధనాన్ని పొదుపు చేస్తూ పనిచేస్తాయి. మోడల్‌ను బట్టి, ఇవి 350 RPM వరకు వేగంతో నిమిషానికి 225 క్యూబిక్ మీటర్ల (225 $m^3$/min) వరకు శక్తివంతమైన గాలిని అందిస్తాయి. రోజువారీ సౌలభ్యం కోసం ఈ శ్రేణిలో దుమ్ము, గీతలను తట్టుకునే బ్లేడ్లు, 'పాయింట్ ఎనీవేర్' =ఖీ రిమోట్, స్మార్ట్ టోగుల్ రికవరీ, సేఫ్టీ వైర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఎంపిక చేసిన మోడళ్లలో బూస్ట్, స్లీప్/టైమర్ మోడ్‌లు కూడా లభిస్తాయి.



ఉషా బ్లూమ్ సన్‌స్పైర్ గ్లో, ఉషా బ్లూమ్ లిల్లీ గ్లో ఫ్యాన్లలో మూడు లైటింగ్ మోడ్‌లతో కూడిన బిల్ట్-ఇన్ ూజుణ అండర్ లైట్లు ఉన్నాయి. ఇవి ఈ శ్రేణికి యాంబియంట్ లైటింగ్‌ను జోడిస్తాయి. పొద్దుతిరుగుడు పువ్వు ప్రకాశవంతమైన వెచ్చదనం స్ఫూర్తితో రూపొందిన సన్‌స్పైర్ గ్లో ఇంటీరియర్లకు ఉత్సాహభరితమైన రూపాన్ని ఇస్తుంది. లిల్లీ గ్లో మరింత సొగసైన, ప్రశాంతమైన లుక్‌ను అందిస్తుంది.

ఉషా బ్లూమ్ లిల్లీ నోవా, డాలియా, ఫ్లుమేరియా, హెలెనియం ఫ్యాన్లు రెండు దిశల్లోనూ తిరిగే (బైడైరెక్షనల్), అన్ని కాలాలకు అనువైన ఫ్యాన్లుగా రూపొందాయి. వేసవిలో గాలి ప్రసరణను మెరుగుపరచడానికి, శీతాకాలంలో వెచ్చని గాలిని మరింత సమానంగా పంపిణీ చేయడానికి ఇవి ఉపయోగపడతాయి. మరింత నియంత్రణ, సౌలభ్యం కోసం లిల్లీ నోవా శ్రేణిలో బూస్ట్ మోడ్, స్లీప్/టైమర్ సెట్టింగ్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. వైట్ & లైట్ గ్రీన్, వైట్ �由 సాఫ్రాన్ ఎల్లో, వైట్ �由 లైట్ పింక్, వైట్ & మిస్టీ రోజ్ వంటి ఆధునిక రంగుల కలయికల్లో లభించే బ్లూమ్ సిరీస్, రోజువారీ సౌకర్యంతో పాటు తమ ఇళ్లకు ప్రత్యేకమైన రంగును, వ్యక్తిత్వాన్ని జోడించుకునే అవకాశాన్ని వినియోగదారులకు కల్పిస్తుంది.

ఉషా బ్లూమ్ సిరీస్ ధరలు అన్ని పన్నులతో కలిపి రూ. 7,152 నుంచి రూ. 10,296 మధ్య ఉన్నాయి.
ఉషా బ్లూమ్ లిల్లీ గ్లో: రూ. 10,296
ఉషా బ్లూమ్ సన్‌స్పైర్ గ్లో: రూ. 9,450
ఉషా బ్లూమ్ డాలియా: రూ. 9,708
ఉషా బ్లూమ్ హెలెనియం: రూ. 8,883
ఉషా బ్లూమ్ లిల్లీ నోవా: రూ. 8,244
ఉషా బ్లూమ్ ఫ్లుమేరియా: రూ. 7,152

ఈ విడుదలతో డిజైన్, ఇన్నోవేషన్, ఇంధన సామర్థ్యాన్ని ఒకచోట చేర్చడంపై ఉషా తన దృష్టిని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఆధునిక జీవనశైలికి తగినట్లుగా, ఇళ్లకు మరింత సౌకర్యాన్ని, ప్రత్యేకతను జోడించే ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తోంది.

# పత్తి కుంటలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిమజ్జనాలు



**రాజేంద్రనగర్, అక్టోబర్19 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ పరిధిలోని పత్తకుంటలో సద్దుల బతుకమ్మ నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాలు, కాలనీల నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో తరలివచ్చి నిమజ్జనాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. బీజేపీ గోషామహల్, గోల్కొండ ఇన్‌చార్జి వై. శ్రీధర్ , బీజేపీ నాయకులు గుంజ బాబు రావు, బందరు బాలకృష్ణ, అరుణ్, ఇ. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యలక్ష్మి అలంకారంలో అమ్మవారి దివ్య దర్శనం



**శంషాబాద్,అక్టోబర్19(జనంసాక్షి) :** స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిదో రోజు శ్రీ రాజ్యలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా లోకకల్యాణం కోసం వేద పండితులు విష్వక్సేనేష్టి నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. విజయదశమి సందర్భంగా రేపు సాయంత్రం 6 గంటలకు సమతాక్షేత్రంలో శాస్త్రోక్తంగా శమీ పూజ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




# 14 ఏళ్లుగా దసరా కానుక.. 234 మంది సిబ్బందికి మటన్

### పదవులు మారినా.. సిబ్బందితో అనుబంధం మారదు: చంద్రారెడ్డి

**కీసర, అక్టోబర్ 19 (జనంసాక్షి)**

పదవులు శాశ్వతం కాదు.. సిబ్బందితో ఉన్న అనుబంధమే శాశ్వతమని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. దసరా సందర్భంగా నాగారం డివిజన్--5 పరిధిలో పనిచేస్తున్న 234 మంది సిబ్బందికి ఒక్కొక్కరికి కిలో మటన్ చొప్పున పంపిణీ చేశారు. గత 14 ఏళ్లుగా పదవిలో ఉన్నా.. లేకున్నా ఈ ఆనవాయితీని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, యువనేత కౌకుంట్ల రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి

### అధికారులకు అదనపు కలెక్టర్ల ఆదేశం
### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణికి 23 అర్జీలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (జనంసాక్షి)**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి వివిధ సమస్యలపై అర్జీదారుల నుంచి 23 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో సమర్పించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన



ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనా సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

# అపర్ణ ఎలిక్సిర్ విల్లాస్ సమీపంలో మృతదేహం లభ్యం



**రాజేంద్రనగర్,అక్టోబర్19(జనంసాక్షి) :** పుప్పాలగూడలోని అపర్ణ ఎలిక్సిర్ విల్లాస్ వెనుక సర్వీస్ రోడ్డు సమీపంలో చెట్టు కింద గుర్తుతెలియని వ్యక్తి (55-60) మృతదేహాన్ని సోమవారం పోలీసులు గుర్తించారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండగా, సుమారు 10-12 రోజుల క్రితమే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# టౌన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బత్తుల నర్సింలు జన్మదిన వేడుకలు



**కొడంగల్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** కొడంగల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బత్తుల నర్సిములు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్,వైస్ ఛైర్మన్ శంకర్ నాయక్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం.. అభివృద్ధికి బాటలు వేద్దాం

### గాయని మధుప్రియ చేతుల మీదుగా జేవీవీ అవగాహన గోడపత్రిక ఆవిష్కరణ





**కీసర, అక్టోబర్ 19 (జనంసాక్షి)**

ఆడపిల్లల పరిరక్షణ, విద్య, సమాన హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జన విజ్ఞాన వేదిక (జేవీవీ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ రూపొందించిన గోడపత్రికను బతుకమ్మ సంబరాల సందర్భంగా ఆవిష్కరించారు. 'ఆడపిల్లను పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. ఆడపిల్ల దేశానికి గర్వకారణం' అనే నినాదంతో రూపొందించిన ఈ గోడపత్రికను నాగారంలో ప్రముఖ గాయని మధుప్రియ ఆవిష్కరించారు. చర్లపల్లిలోని ఈసీ నగర్ వెల్ఫేర్ సొసైటీ, డాక్టర్ ఏఎస్ రావు నగర్ వెల్ఫేర్ సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లోనూ జేవీవీ ప్రతినిధులు మహిళలతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, కోశాధికారి జెన్నీ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆడపిల్లల జననాన్ని స్వాగతించడంతోపాటు వారికి సమాన హక్కులు కల్పించాలని, నాణ్యమైన విద్య అందించి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆడపిల్లలను గౌరవించడం, వారి అభ్యున్నతికి తోడ్పడటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేవీవీ కాప్రా, కీసర మండలాల ప్రధాన కార్యదర్శులు సీహెచ్. ప్రభాకర్, శేషగిరిరావు, నాయకులు రాజేశ్వరి, పి.నాగరాజు, సోమయాచారి, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సీహెచ్.ప్రసాద్, కార్యదర్శి మల్లేష్, సహాయ కార్యదర్శి శరత్ సుదర్శి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డితోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.





# కాళీమాతను దర్శించుకున్న కంజర్ల విజయలక్ష్మి - ప్రత్యేక పూజలు



**తాండూరు ఆక్టోబర్ 19 (జనంసాక్షి) :** తాండూరు పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కాళికా మాత మందిరంలో కంజర్ల విజయలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తజనుల మధ్య అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

### తెలంగాణ సంస్కృతి, సోదరభావానికి ప్రతీక

# దత్తన్న అలై బలై-2026

### అలై బలై గీతాన్ని ఆవిష్కరించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**ముషీరాబాద్, అక్టోబర్ 19 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే 'దత్తన్న అలై బలై - 2026' కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక గీతాన్ని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ప్రముఖ గాయకుడు నర్సీ రెడ్డి ఆలపించిన ఈ గీతం అలై బలై స్ఫూర్తిని ప్రతిబింబించేలా రూపొందించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, అలై బలై తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే గొప్ప సాంస్కృతిక వేడుక అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఒకే వేదికపై కలుసుకుని ఆప్యాయతను పంచుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తెలంగాణ కళలు, జానపద గేయాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నర్సీ రెడ్డి ఆలపించిన అలై బలై గీతం ప్రజల్లో సోదరభావాన్ని, తెలంగాణ సంస్కృతిపై అభిమానాన్ని మరింత పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**అక్టోబర్ 22న అలై బలై వేడుకలు**

'దత్తన్న అలై బలై - 2026' వేడుకలను అక్టోబర్ 22న గురువారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే వివిధ కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. కార్యక్రమంలో అలై బలై ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి, ఫౌండేషన్ సభ్యుడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.




# తలకొండపల్లి మండలానికి ఉచిత వైకుంఠ రథం బహుకరణ

### వైకుంఠ రథాన్ని ప్రారంభించిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్
### మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా సేవలకు ప్రశంసలు



**తలకొండపల్లి అక్టోబర్19(జనంసాక్షి):** నిరుపేదల అంతిమ సంస్కారాల నిర్వహణకు మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహా తన సొంత నిధులు ఖర్చు చేసి మండల వ్యాప్తంగా వైకుంఠ రథాన్ని అందించడం అభినందనీయమని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు.మండలంలోని నిరుపేదల అంతిమ సంస్కారాలు కూడా అత్యంత గౌరవంగా సాగాలని ఉద్దేశ్యంతోనే తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు ఉచిత వైకుంఠ రథాన్ని బహూకరిస్తున్నానని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ్మా అన్నారు.సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలో వారి తండ్రి స్వర్గీయ పద్మ వెంకటయ్య జ్ఞాపకార్థంగా రూ,10 లక్షలతో ఏర్పాటుచేసిన ఉచిత వైకుంఠ రథా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై తలకొండపల్లి జెడ్పిటిసి,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రారంభించి మాట్లాడారు.మనం ఏ స్థాయిలో ఉన్న ఎంత ఎత్తుకు ఎదిగిన పుట్టిన గ్రామాని,ప్రజా సేవకు ఆశీర్వదించిన ప్రజలను ఎప్పటికి మారువకూడదని ప్రతి ఒక్కరూ సొంత ఉరికి,నిరుపేదలకు ఏదో ఒక సహాయం చేయాలని ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలని అన్నారు.జన్మనిచ్చిన ఊరు,ప్రజలపై ప్రేమను రాగాలతో ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉదార స్వభావం కలిగిన పద్మ నరసింహ్మా,ను అభినందించారు.అలాగే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతదేహాలను భద్రపరిచేందుకు ఫ్రీజర్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.అనంతరం పద్మ నరసింహా మాట్లాడుతూ..ముదిరాజ్ బిడ్డల సంక్షేమానికి అండగా నిలవాలని సంకల్పంతో మండలంలోని అన్ని గ్రామాలలోని ముదిరాజ్ సంఘాలకు,శుభకార్యాలకు ఉచిత వంట సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**పేదల ఇంటి కల నెరవేర్చేందుకు వినూత్న ఆవిష్కరణ**

నిరుపేదల ఇంటి నిర్మాణ కలను నెరవేర్చేందుకు కేవలం 6 లక్షల తోనే 500 ఎస్ఎఫ్టితో 20 రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసి,పేదల కోసం సరికొత్త నిర్మాణ విధానానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.ఈ చక్కటి అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సేవా కార్యక్రమాలు కేవలం పదిమంది బాగుండాలనే సంకల్పంతో చేస్తున్నట్లు తెలిపారు.స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ కోటీశ్వర్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, భాజాపా మండల శాఖ అధ్యక్షులు నీలకంఠ పాండు,భాజపా నాయకులు రవి గౌడ్,పాండు ప్రసాద్, ఉపసర్పంచ్ పద్మ అనిల్,రాంపూర్ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్,వార్డు సభ్యులు వెంకటేష్, కుమార్, విఠల్, పోతుగంటి మహేష్,బొజ్జ యాదయ్య, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.







# బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనే రక్షణ కవచం

- ముందస్తు గుర్తింపుతో మెరుగైన చికిత్స ఫలితాలు..
- రెనోవా గ్రూప్ సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డి





**ముషీరాబాద్, అక్టోబర్ 19 (జనం సాక్షి):** బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం, ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా మహిళలను ప్రోత్సహించే లక్ష్యంతో రెనోవా సెంచరీ హాస్పిటల్స్‌లో సోమవారం 'పింక్ అక్టోబర్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్‌ను జయించిన ఆశా సురేష్‌ను వైద్య బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ, బ్రెస్ట్ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించి సరైన చికిత్స పొందడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలని, వైద్య పరీక్షలు చేయించుకునేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించడమే రెనోవా ఆంకాలజీ లక్ష్యమని తెలిపారు.
ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఇందివర్ కిరణ్ మాట్లాడుతూ, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం, సకాలంలో వైద్య సేవలు పొందడం ముఖ్యమన్నారు. డాక్టర్ క్రాంతి కుమార్ గంగిటి చికిత్స అనంతరం పునరావాస సేవల ప్రాధాన్యతను వివరించారు. డాక్టర్ జ్యోత్స్న ఎలగందుల రొమ్ము స్వీయ పరీక్షలపై అవగాహన కల్పించారు. రొమ్ములో గడ్డలు, చర్మంలో మార్పులు, చనుమొనల నుంచి రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్యాన్సర్ వైద్య నిపుణులు, ఆసుపత్రి అధికారులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.90 కోట్ల ప్రభుత్వ భూమికి ఎసరు!

- జీవో 59 కింద కాజేసేందుకు కబ్జాదారుల స్కెచ్
- కుర్మల్‌గూడ సర్వే నంబర్ 80/3లో ఐదెకరాలపై కన్ను
- వ్యవసాయం చేస్తున్నట్లు నమ్మించేందుకు రాత్రికి రాత్రే బోరు
- పత్రాలు లేకుండానే విద్యుత్ మీటర్లు, కనెక్షన్లు
- స్థానికుల సమాచారంతో బోరు తొలగించిన రెవెన్యూ అధికారులు



బడంగ్‌పేట, అక్టోబర్ 19 (జనంసాక్షి): ప్రభుత్వ భూములను కాజేసేందుకు అక్రమార్కులు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట పరిధిలోని కుర్మల్‌గూడలో సర్వే నంబర్ 80/3లో ఉన్న ఐదెకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు రూ.90 కోట్ల విలువైన ఈ భూమిని జీవో 59 కింద క్రమబద్ధీకరించుకునేందుకు వ్యవసాయం చేస్తున్నట్లు నమ్మించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రాత్రికి రాత్రే బోరు వేసి, పైపులైన్లు ఏర్పాటు చేశారు. సరైన పత్రాలు లేకుండానే విద్యుత్ మీటర్లు, కనెక్షన్లు మంజూరవడం వివాదానికి దారితీసింది.

**దసరా సమయంలో ఆక్రమణకు యత్నం**

దసరా పండుగ సమయంలో అధికారులు బిజీగా ఉంటారనే ఉద్దేశంతో ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఐదెకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు సరిహద్దులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. వ్యవసాయం చేస్తున్నట్లు చూపించి, ఆ భూమిపై హక్కులు పొందేందుకు విద్యుత్ కనెక్షన్‌ను ఆధారంగా వినియోగించుకోవాలని యోచించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, ఈ భూమిని రెవెన్యూ అధికారులు ఇప్పటికే నిషేధిత జాబితా 22ఏలో చేర్చినట్లు సమాచారం.

**స్థానికుల సమాచారంతో అధికారుల తనిఖీ**

ప్రభుత్వ భూమిలో బోరు వేసిన విషయాన్ని స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బాలాపూర్ తహసీల్దార్ ఇందిరాదేవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మచ్చేందర్ సర్వే నంబర్ 80/3లోని భూమిని పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో బోరు వేసినట్లు గుర్తించడంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్ఐ మచ్చేందర్ బోరును తొలగించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు మరోసారి ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

**పత్రాలు లేకుండా విద్యుత్ కనెక్షన్లా?**

నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమికి అవసరమైన పత్రాలు లేకుండానే విద్యుత్ మీటర్లు, కనెక్షన్లు ఎలా మంజూరు చేశారనే అంశంపై రెవెన్యూ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై విద్యుత్ శాఖ అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంది. మల్లాపూర్‌లోని సర్వే నంబర్ 73లో ప్రభుత్వ భూమిలో నిర్మాణాలపైనా తహసీల్దార్ ఇందిరాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంటూ, ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# ఇబ్రహీంపట్నంలో నుండే .. ఫ్యూచర్ సిటీ పోలీస్ సేవలు

**ఆధునిక టెక్నాలజీతో పోలీసింగ్..**

పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి సారధ్యంలో ఫ్యూచర్ సిటీ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు.
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఆధారాల విశ్లేషణ, ఆధునిక నేర పరిశోధన పద్ధతులు, మహిళల భద్రత, నేరాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పోలీసు సిబ్బందికి అధునాతన శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 210 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది ఏఐ ఛాంపియన్స్ శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించే లక్ష్యంతో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ముందుకు సాగుతోంది. ఈ తరుణంలోనే ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రారంభించారు. అనంతరం యాచారం మండలం మంగలితండా ప్రాంతంలో 'నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్' (ఎన్ఐయుఎం) క్యాంపస్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సీ.వీ. ఆనంద్, ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్, డీజీ అభిలాషా బిష్త్, లా అండ్ ఆర్డర్ డీజీపీ మహేశ్ ఎం. భగవత్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, జాయింట్ పోలీస్ కమిషనర్ శ్రీమతి జి. చందనా దీప్తి, ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

# బసవన్న కట్ట వద్ద దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు అక్టోబర్ 19(జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని బసవన్న కట్ట దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాన్ని డాక్టర్ సంపత్ కుమార్ సార్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.అనంతరం అక్కడ నిర్వహించిన మహా ప్రసాదం అన్న వితరణ కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లింగదల్లి రవికుమార్, వద్దే శ్రీనివాస్, అమిత్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ నంబర్ ప్లేట్లపై పోలీసుల నజర్!

**100 వాహనాలను గుర్తింపు.. క్రిమినల్ కేసులు నమోదు, పలు వాహనాలు సీజ్**

**సిటీబ్యూరో,అక్టోబర్ 19 (జనంసాక్షి):** వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ల దుర్వినియోగాన్ని అరికట్టడానికి, ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కఠినతరం చేయడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నకిలీ, ఫోర్జరీ, మార్పులు చేసిన, అనధికారిక రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ప్రదర్శించే వాహనాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్ చేపట్టారు. వాహన గుర్తింపును దాచడం, ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకోవడం, చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించడం కోసం నకిలీ నంబర్ ప్లేట్లను ఉపయోగిస్తున్నారనే ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌ను చేపట్టామని పోలీసులు తెలిపారు. గత 8నెలల కాలంలో మొత్తం 100 క్రిమినల్ కేసులు నమోదు చేసి, 100 వాహనాలను సీజ్ చేశారు. సీజ్ అయిన వాహనాల్లో 88 టూవీలర్స్, 12 ఫోర్‌వీలర్స్ ఉన్నాయి. ట్రాఫిక్ సిబ్బంది ఇటువంటి ఉల్లంఘనలను గుర్తించడానికి నిరంతరం నిఘా ఉంచుతుందని, ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం హెచ్ఎస్ఆర్‌పీ నిబంధనలకు అనుగుణంగా ప్రతీ వాహనదారుడు తమ నంబర్‌ప్లేట్లను అమర్చుకోవాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.